వుదయం

బుధవారం, నవంబర్ 26 , 2025

# హనుమకొండ అదనపు కలెక్టర్ చే ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ



ధర్మసాగర్,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): ధర్మసాగర్ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శ్రీ ఏ. వెంకట్ రెడ్డి ఈ రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధర్మసాగర్ , జానకీపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. "తనిఖీ మరియు సూచనలు" రైతులు పండించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలులో ఎదురవుతున్న సమస్యలు మరియు సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. లి రైతులకు సూచనలు: ధాన్యం నాణ్యత విషయంలో నిబంధనలు పాటించాలని, తేమ శాతం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. నిర్వాహకులకు ఆదేశాలు: కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని, త్వరితగతిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వర్షం నేపథ్యంలో అదనపు జాగ్రత్తలు. రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా వర్షం నుండి ధాన్యాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. "వర్షం ఉన్నందున రైతులు మరియు నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా ఉ ండేందుకు ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ధర్మసాగర్ తాసిల్దార్, సదానందం, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ భద్ర నాయక్, జిపిఓ లోకనాథం శంకర్లు ఉన్నారు.

# నషా ముక్తాయువ వికసిత



పెద్దపల్లి నవంబర్ 25(వుదయం ప్రతినిధి): నేడు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి లోని గాయత్రి జూనియర్ కాలేజీలో నషాముక్తుభారత్ గంజాయి మరియు మత్తుపదార్థాల నివారణకై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాంత కన్వీనర్ శివరాం గారు మాట్లాడుతూ నేడు భారత దేశంలో మరొక పెద్దసమస్య వచ్చింది.అదియువకులను నిర్వీర్యం చేయడానికిఈ దేశం యొక్క ఉన్నతి,అస్తిత్వా న్ని నాశనం చేయడానికియువతనుచేడు అలవాట్లు చేసి వారికినషా (డ్రాగ్) నీ అలవాటు చేస్తున్నారు యువతకు నషా అలవాటుచేసివారిని ఎటువటిపనులు కుడాచేయనివ్వకుండా వారిని బలహీనులుగా, పిరికివాడిగా,నపుంసకుడిగా చేస్తున్నారు పెద్దపల్లి జిల్లా లో యువకులు మత్తు పదార్థాలు వేడి శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని వీలైనంతవరకు ఇంట్లో భోజనం చేసి తట్టుగా ఉండాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ గారు జిల్లా కార్యదర్శి నాగుల మల్లెల సత్యం గారు మాతృ శక్తి జిల్లా సంయోజిక తారబై గారు బజరంగ్దళ్ జిల్లా సాహసంయోజకులు భూతగడ్డా రాజ్ కుమార్, జంజుపల్లి దిలీప్ గారు నగర ప్రముఖ మణిదీప్ గారు మరియు రాకేష్ చింటూ కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యుత్ స్తంభాల మరమ్మతులకు

- 4.03 కోట్లు మంజూరు
- విద్యుత్ స్తంభాల మరమ్మత్తు పనులకు శంకుస్థాపన
- మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ కుమార్




ధర్మపురి నవంబర్ 25(వుదయం ప్రతినిధి): విద్యుత్ స్తంభాల మరమ్మతులకు 4.03 కోట్లు మంజూరయ్యాయని, విద్యుత్ స్తంభాల మరమ్మత్తు పనులకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ శంకుస్థాపన చేశారు.మంగళవారం గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామం విద్యుత్ వైర్లు, విద్యుత్ స్థంభాల పనులకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగు లు,ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ నియోజ కవర్గంలో 140 గ్రామాలు గాను 4.03 కోట్ల నిధులు మంజూరు కాగా మొదటగా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె ఎస్సీ కాలనీ లో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.శ్రీరాముల పల్లె, దట్నూరు,గొల్లపల్లి గ్రామాల లో ఇండ్లపై ప్రమాదకరంగా విద్యు త్ తీగలు,విద్యుత్ స్థంభాల మర మత్తుల పనుల కొరకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లగా ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే 4.03 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.విద్యుత్ శాఖ అధికారు లు మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి వేగవంతంగా సకాలం లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీరాముల పల్లె గ్రామం నుండి మ్యాడం పల్లి గ్రామం వరకు మూడు కిలోమీటర్ల దూరం రోడ్డు పనులు త్వరలో పూర్తి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో జిల్లా విద్యుత్ డిఈ లు సుదర్శన్,గంగారం,స్థానిక ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికా రులు,విద్యుత్ సిబ్బంది పాల్గొ న్నారు.

# తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇస్తామన్న నష్ట పరిహారం వెంటనే విడుదల చేయాలి



నర్సంపేట నవంబర్ 25 (వుదయ ప్రతినిధి): తూఫాన్ వల్ల నష్ట పోయిన పత్తి, మొక్కజొన్న, వరి మరియు ఇతర పంటలకు అన్నింటికీ ఎకరాకు రూ25 వేలు నష్ట పరిహారం అందించాలని బాకి ఉన్న బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని రూరల్ బి అర్ ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మోత తూఫాన్ వల్ల నష్ట పోయిన పంటలను పరిశీలించి మండల ఇన్చార్జి నామాల సత్యనారాయణ మాట్లాడుతూ తూఫాన్ వల్ల మండలం లోనీ అన్నీ గ్రామాల్లో వరి, మొక్క జొన్న, పత్తి తదితర పంటలు విపరీతంగా నష్ట పోయాయని అట్టి అన్నీ పంటలను ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించి ఎకరాకు రూ25 వేలు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ,10 వెలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్కరైతుకు కూడ నష్ట పరిహారం ఇవ్వలేదని అన్నారు. వెంటనే అధికారులు తూఫాన్ వల్ల నష్ట పోయిన అన్నీ పంటలను పరిశీలించి నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం బోనస్ ఇస్తామని చెప్పి బోగస్ చేసిందని రైతులకు బాకీ ఉన్న బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి లు ఈర్ల నర్సింహారములు, మోతే జైపాల్ రెడ్డి, మోటురీ రవి, కోడారీ రవి, బండారి రమేష్, మాజీ సర్పంచ్ గొడిశాల రాంబాబు, మండల పార్టీ ఉప అధ్యక్షుడు అల్లి రవి, లక్నేపల్లి గ్రామ పార్టి అధ్యక్షుడు పత్కాల కొమ్మలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రీ కుమారస్వామి, మండల యూత్ సహాయ కార్యదర్శి బుస శ్రీశైలం, నాగుర్లపల్లీ గ్రామ పార్టి అధ్యక్షుడు సోమర్తి రాజు, రాజులపాటి ఐలయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# సిద్దారంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్



సత్తుపల్లి నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇందరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది.ఈ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామంలో సత్తుపల్లి తాసిల్దార్ సత్యనారాయణ, జిపిఓ పద్మావతి, గ్రామ సెక్రెటరీ యాకూబ్ పాషా, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో సిద్ధారం గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు మట్ట చెన్నారావు, గోళ్ళమూడి మధుబాబు,గోళ్ళమూడి కృష్ణయ్య, గుత్తు వసంతరావు, మరిడి రామారావు, సున్నం వెంకటేశ్వరరావు, ప్రసాద్, తోటకూరి లక్ష్మణరావు, మరియు స్వయం సహాయక మహిళా సంఘాల నాయకులు కృష్ణకుమారి,సమ్మక్క, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ముళ్ళ కంపలు, పొదలు తొలగింపు



బెల్లంపల్లి, నవంబర్25 ( వుదయం ప్రతినిధి): తాండూరు మండలంలోని కాసిపేట రంగ సముద్రం, ద్వారాకపూర్ రాముని చెరువు, గోపాల్ రావుపేట రాజుల చెరువు కట్టపై ఇరువైపులా ముళ్ళ కంపలు, పొదలు పేరుకుపోవడంతో గత కొన్ని రోజులుగా ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఏఈ రవీందర్ ఆదేశాల మేరకు తొలగిస్తున్నట్లు వర్క్ ఇన్స్పెక్టర్ గొర్లపల్లి వెంకటేష్ తెలిపారు. షష్ఠి బోనాలు, వ్యవసాయ పనులు నిమిత్తం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముళ్ల కంపలు పిచ్చి మొక్కలను తొలగించినట్టు తెలిపారు. ఆ దారిన వెళ్లే భక్తులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# వేంసూర్ పిఎస్ ను తనిఖీ చేసిన ఏసీపి వసుంధర యాదవ్





సత్తుపల్లి నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ మంగళవారం వేంసూర్ పోలీస్ స్టేషన్ ను, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె స్టేషన్ రికార్డులను సమీక్షించి, స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించి, సీసీఎన్టీఎస్ 2.0, ఇ-సమన్లు, మరియు టీఎస్ సిఓపి లను ఖచ్చితంగా ఉపయోగించాలని ఆదేశించారు. పెండింగ్ ఎఫ్ ఐ ఆర్ లను పరిశీలించి, రౌడీ-షీటర్లు మరియు హిస్టరీ-షీటర్లపై నిఘా ఉంచుతూ చురుకైన పోలీసింగ్ కు ఆమె సూచించారు. కాన్స్టబుల్స్ ను వి పి ఓలుగా నియమించాలని, సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా దొంగిలించబడిన మొబైల్స్ ను త్వరగా రికవరీ చేయాలని ఆమె ఆదేశించారు. అనంతరం ఏసీపీ కేజీ మల్యాల లో వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, అక్కడి ఏర్పాట్లపై ఎస్సై కవిత , పోలీస్ సిబ్బంది తో సమీక్షించారు. కార్యక్రమంలో ఎస్సై కవిత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయపట్నం లో ఇందిరమ్మ చీరల పంపిణీ



ధర్మపురి నవంబర్ 25(వుదయం విలేకరి):మండలం లోని రాయపట్నం లో మంగళవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాయపట్నం గ్రామ పంచాయతీ వద్ద ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేశారు.ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో రాయప ట్నం ఆడపడుచులు పెద్ద మొత్తం లో పాల్గొని వారి ఆనందాన్ని తెలియపరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో నాయకులు సంగనబట్ల. దినేష్,నియోజవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాందేని మొగిలి,యూత్ కాంగ్రెస్ సింహ రాజు ప్రసాద్,సముకుగుడ్ల.రవి, గటికే కమలాకర్,జె.సుముక్, తిరుపతి, అంజి, వెంకటేష్, రఘు, అభి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణాపురం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ అనుదీప



మధిర,నవంబర్ 25(వుదయం ప్రతినిధి): ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కృష్ణాపురం ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. కలెక్టర్ బడిలోని పిల్లలను ప్రతి ఒక్క చిన్నారులను చదువుకునే ఆవశ్యకత లోని అంశాలపై ప్రశ్నలు వేస్తే పిల్లలు నేర్పుగా సమాధానం చెప్పడం జరిగింది అందులకు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో, మధిర ఎంఈఓ మరియు ఇతర అధికారులు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సునీత, రఫీ,జ్యోతి టీచర్లు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం మొగుళ్లపల్లి మండలంలో పర్యటించి ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ఏరియా ఆఫీసర్ యాప్‌లో భాగంగా నర్సరీ, పల్లె ప్రకృతి వనం, పొన్నాల లక్ష్మీ వ్యవసాయ క్షేత్రంలో కొబ్బరి మొక్కలు పెంపకం పరిశీలించారు.ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి, అక్కడ చేపట్టిన మొక్కల సంరక్షణ, పరిశుభ్రత పనులను పరిశీలించారు. అనంతరం పొన్నాల లక్ష్మీ వ్యవసాయ పొలంలో ఉపాధి హామీ పథకం కింద నాటిన 70 కొబ్బరి మొక్కల పెంపకాన్ని పరిశీలించి, మొక్కల పెరుగుదల, నీటి సదుపాయం, రక్షణ చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్వహణకు ప్రతి నెల 900 రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. నాటిన మొక్కలు చక్కగా పెరిగేలా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పనులు నాణ్యతతో, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో డిఆర్డీఓ బాలకృష్ణ, ఏపీఓ సునీత, టీసీ రాము, టిఏ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలిద్దాం

- భావితరాలకు మంచి భవిష్యత్తును అందిద్దాం
- మాదక ద్రవ్యాల నిర్మూలనపై పోలీసుల వినూత్న కార్యక్రమం
- డిఎస్పీ రఘుచందర్



ధర్మపురి నవంబర్ 25(వుదయం ప్రతినిధి):డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలిద్దాం. భావితరాలకు.... మంచి భవిష్య త్తును అందిద్దాం అని డిఎస్పీ రఘుచందర్ అన్నారు.గొల్లపల్లి మండలం మల్లన్న పేటలో ప్రతివ సంవత్సరం నిర్వ హించే జాతర మంగళవారం నుండి ప్రారంభమైంది.ఈ జాతరలో జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా భక్తు లు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. సుమారు నెలరోజుల పాటు కొనసాగనున్న ఈ జాతరను దృష్టిలో ఉంచుకొని, జగిత్యాల జిల్లా పోలీసులు సమగ్ర భద్రత, బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. జాతర ప్రాంతానికి భారీగా చేరుకునే భక్తులలో మాదక ద్రవ్యాల వినియోగం,విక్రయం మరియు రవాణాపై అవగాహన పెంచడానికి, జిల్లా పోలీసులు ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందుకుగాను,జాతర ప్రాంతానికి చేరుకునే ఆటో రిక్షాలపై మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అనే సందేశంతో ప్రత్యేక ప్రచార పోస్టర్లు అంటించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడు తూ మాదకద్రవ్యాల రహిత జిల్లాగా జగిత్యాలను మార్చాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచన మేరకు జిల్లా వ్యాప్తంగా అవగా హన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు. జిల్లాలో నిషేధిత మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి పౌరుడు సహకరించాలని,ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మపు రి, మల్యాల సీ.ఐలు రాంనర్సింహ రెడ్డి,రవి,ఎస్సైలు కృష్ణసాగర్ రెడ్డి, సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 28న భూపాలపల్లి లో మీ డబ్బు మీ హక్కు శిబిరం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 25(వుదయం ప్రతినిధి): క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం 3 నెలల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మీ డబ్బు, మీ హక్కు పై ఈ నెల 28న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉమ్మడి శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు, మీ హక్కు అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి 2025 అక్టోబర్ 4 న గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఇది 2025 అక్టోబర్ 01 నుంచి 2025 డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. క్లెయిమ్ చేసుకోని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని తెలిపారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమం.. ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు సరైన పద్ధతిలో క్లెయిమ్ చేసుకునేలా చూసుకోవాలన్న ప్రభుత్వ నిబద్ధతను అనుగుణంగా ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా ఎంసీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దశలవారీగా జిల్లా స్థాయి శిబిరాలను నిర్వహిస్తున్నారని, 2025 నవంబర్ 28న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆడిటోరియంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి శిబిరం జరుగుతుందని తెలిపారు.క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు.బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిభిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్‌లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్‌లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చనని అన్నారు.బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్‌బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ (https://udgam.rbi.org.in) ద్వారా పొందొచ్చని ఆయన సూచించారు.

# పెద్ద ఆస్పత్రి లో సౌకర్యాల లేమి, రోగుల అవస్థలు

- నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన ఎం సిపిఐ (యు) బృందం.



నర్సంపేట నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో పెద్ద ఆస్పత్రిలో తక్షణమే సదుపాయాలు కల్పించాలని ఎం సిపిఐ (యు) నేతల డిమాండ్ చేశారు. పేద మధ్యతరగతి ప్రజల రోగుల కోసం నిర్మించిన నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేమితో రోగులు నానా అవస్థలు పడుతున్నారని రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, కొత్తకొండ రాజమౌళి అన్నారు. ఎంసీపీఐ (యు) నాయకుల బృందం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగుల సమస్యల పై మాట్లాడుతూ వంద పడకల ఏరియా ఆసుపత్రి నుండి 250 పడకల జిల్లా ఆస్పత్రిగా అప్ గ్రేట్ అయిన సిబ్బంది కొరత చాలా స్పష్టంగా కనిపిస్తుందని టెక్నీషియన్స్, శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది ఆసుపత్రికి తగిన విధంగా లేదన్నారు. సిబ్బందిని కొత్తగా రిక్రూట్మెంట్ చేయకపోవడం మూలంగా చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, డాక్టర్ల కొరత కూడా ఉందని కార్డియాలజిస్ట్, న్యూరాలజిస్ట్ లేకపోవడం మూలంగా ఆ వ్యాధికి సంబంధించిన రోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వందలాదిమంది పేషెంట్స్ ఈ ఆసుపత్రికి వస్తున్నారని సౌకర్యాల లేమితో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఇప్పటివరకు ఆపరేషన్ థియేటర్ లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా సరిపడా సిబ్బందిని నియమించి సరైన సౌకర్యాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కలకోట్ల యాదగిరి, గౌర్రె సామెల్, కల్లపెల్లి రాకేష్, జన్ను విజయ, బెజ్జంకి పుష్ప, ఈసంపెల్లి గీత తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలి

➢ భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలి



పెద్దపల్లి నవంబర్ 25(వుదయం ప్రతినిధి) ఈరోజు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలి, భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెం. 12ను సవరించి, కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.....ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్,%×ఖీఖ% జిల్లా అధ్యక్షులు %ణ% లక్మన్,%ుఖజ×% జిల్లా కార్యదర్శి జి వైకుంఠం,మాట్లాడుతూ...తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణానికి రూ.10 లక్షలు, సహజ మరణానికి 2 లక్షలకు పెంచుతూ, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 12ను జూలై తేది: 22-07-2025న విడుదల చేసింది. జీఓ విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేట్ బీమా కంపెనీలైన క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి రూ.250 కోట్లు, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి రూ.94 కోట్లు, ట్రెయిల్ బ్లైజర్ అనే బ్రోకర్స్ సంస్థ ద్వారా రూ.346 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు అక్రమంగా బదిలీ చేశారు.1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వడం దుర్మార్గం,కార్మికులకు అవసరం లేని సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టు చేస్తూ బోర్డు నిధులను దుబారా చేస్తున్నారు.తక్షణమే సిఎస్సి హెల్త్ టెస్టను రద్దు చేసి కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి వారి నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులను ఖర్చు చేయాలి. కానీ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించకుండా ప్రభుత్వం, కార్మిక శాఖ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి ఎలాంటి గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు స్కీములను అప్పగించి కార్మికుల నోట్లో మట్టిగొట్టాలని చూస్తున్నారనీ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 2009 నుండి 2025 వరకు బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులు 28 లక్షల మంది ఉండగా, 15 లక్షల మందిని మాత్రమే రెన్యువల్ చేసి ఒక్కొక్క కార్మికుడికి ప్రీమియం రూ.2,309/-ల చొప్పున 15 లక్షల మంది కార్మికులకు రూ.346,36 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టారు.13 లక్షలకు పైగా కార్మికుల కార్డులు రెన్యువల్ చేయకుండా వారికి అన్యాయం చేస్తున్నారు. ప్రస్తుతం బోర్డు అమలు చేస్తున్న 12 రకాల స్కీముల్లో 4 మాత్రమే ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చి, మిగతా 8 స్కీములైన వివాహ కానుక, ప్రసూతి కానుక, హాస్పిటల్ ఖర్చులు, దహన సంస్కారాల ఖర్చుల వంటి తదితర స్కీములను ప్రభుత్వం, బోర్డు అధికారులు కార్మికులకు అందకుండా చేస్తున్నారనీ అన్నారు. కార్మికులకు హెల్త్ టెస్ట పేరుతో సిఎస్సి సంస్థకు రూ.463 కోట్లు దోచి పెట్టారు, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా దారి మళ్ళిస్తూ కార్మికులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాలు సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే జీఓ నెం. 12ను సవరించి ఇన్సూరెన్స్ కంపెనీలకు కాకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి, అక్రమంగా బీమా కంపెనీలకు ఇచ్చిన రూ.346 కోట్లు బోర్డులో జమ చేయాలి, పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ కు నిధులు వెంటనే విడుదల చేయాలి, రెన్యువల్ కాని 13 లక్షల మంది కార్మికుల బోర్డు కార్డులను యుద్ధప్రాతిపదికన రెన్యువల్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సావనపల్లి వెంకటస్వామి,రాజు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు

♦ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

♦ ఎన్నికల సన్నద్ధతపై నోడల్ అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



ఖమ్మం,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నోడల్ అధికారులతో మంగళవారం ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎఫ్ఎస్ టి టీములు, జోనల్ అధికారులు, రూట్ అధికారులకు ఎన్నికల విధుల నిర్వహణకు కావాల్సిన వాహనాల ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాల ఆవశ్యకత ను బట్టి ఏర్పాట్లు ఉండాలన్నారు. రవాణా, విద్యాశాఖ, పంచాయతీ శాఖలు వాహనాల ఏర్పాట్లపై సమన్వయం చేసుకోవాలన్నారు. ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి లకు సంబంధించి 15 బృందాల ఏర్పాటు చేయాలన్నారు. మండల అభివృద్ధి అధికారులతో సమన్వయం చేసుకొని బృందాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల సిబ్బంది భోజనాలు, టిఏ లపై ఖర్చుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక చేయాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ఏర్పాటు చేది, ఖర్చుపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నోటిఫికేషన్ నాటి నుండి ఖచ్చితంగా అమలు చేయాలన్నారు.ఎన్నికల సామాగ్రి సేకరణ పూర్తిచేయాలన్నారు. పీవో, ఏపీవో ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నిబంధనల మేరకు చేపట్టాలన్నారు. శిక్షణా కార్యక్రమాలు పకడ్బందీగా పూర్తిచేయాలన్నారు. పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కేంద్రంలో ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయాలన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణకు చర్యలు తీసుకోవాలని, అవి ఎట్టి పరిస్థితుల్లో బయటకు పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్ బృందాలు మరింత విస్తృతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, ఎంవిఐ వెంకటరమణ, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 2025-26 విద్యా సంవత్సరమునకు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ పొందుటకు విద్యార్థుల రిజిస్ట్రేషన్స్ పెంచుటకు సమావేశం ఏర్పాటు

జగిత్యాల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) 2025-2026 విద్యా సంవత్సరమునకు అర్హత గల షెడ్యూల్ కులముల బాల బాలికలకు ప్రీమెట్రిక్ స్కాలర్ షిప్ లు పొందుటకు ఆన్ లైన్ నందు విద్యార్థుల రిజిస్ట్రేషన్స్ పెంచుటకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జిల్లా విద్యాశాఖాదికారి లీడ్ బ్యాంకు మేనేజర్ జిల్లా పోస్టు ఆఫీస్ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు ఇట్టి సమావేశంలో విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు 9వ 10వ తరగతి ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులు అర్హులు వీరు tgrpass.cgg.gov.in వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు విద్యార్థులకు అవసరమగు ఆధార్ సీడేడ్ బ్యాంక్ అకౌంట్ నంబర్ పొందుటలో కుల ఆదాయం సర్టిఫికేట్స్ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత DEO/MEOs/HM/Hostel welfare officers/Tahsildar /Postal Bank Officers వెంటనే స్పందించి అందరి తో కో ఆర్డినేటర్ చేసుకొని గత సంవత్సరంలో ఇన్ ఆపరేటివ్ అకౌంట్స్ ఉన్న విద్యార్థులకు పోస్టల్ ఆఫీస్ అకౌంట్ తీసి 100 శాతం రిజర్వేషన్స్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోని



రాష్ట్రంలో జగిత్యాల జిల్లా ప్రథమ స్థానంలో నిలబడేలా కృషి చేయాలని పై అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ బి రాజాగౌడ్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ జిల్లా విద్యాధికారి కే రాము బీడీ బ్యాంగ్ మేనేజర్ కే రాజ్ కుమార్ జిల్లా పోస్టు ఆఫీస్ అధికారులు పాల్గొన్నారు

# మహిళల గౌరవాన్ని పెంచుతున్నాం

➢ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి,

➢ జిల్లా కలెక్టర్ విజయేంది రా బోయ



మహబూబ్ నగర్ నవంబర్ 25(వుదయం ప్రతినిధి): మహిళ అంటే కుటుంబానికి పునాది, సమాజానికి దిశానిర్దేశకురాలు అటువంటి మహిళల జీవితాల్లో ఆత్మగౌరవం,ధైర్యం, ఆర్థిక స్థిరత్వం, భద్రతను నింపే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మహబూబ్ నియోజక వర్గం లోని మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నియోజకవర్గం లోని 1539 మంది మహిళా సంఘాల సభ్యులకు రూ.1,84,39,513 విలువైన వడ్డీలేని రుణాల చెక్కును పంపిణీ చేశారు. ఈ రుణాలు మహిళల చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి యూనిట్లు, కుటుంబ ఆర్థికాభివృద్ధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మహిళా సంఘాలను నిర్లక్ష్యం చేసిన పాలకులు వడ్డీలేని రుణాల పంపిణీని నిలిపివేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని వడ్డీలేని రుణాలను పునఃప్రారంభించిందన్నారు. గత రెండు సంవత్సరాలలోనే జిల్లాలో మహిళలకు సుమారు 21 కోట్ల మేర రుణాలు అందించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిందని తెలిపారు. దీని ద్వారా మహిళలు ఉపాధి, విద్య, వైద్య,దైవ, శుభ కార్యాలకు కోసం ధైర్యంగా ప్రయాణిస్తున్నారని,రెండు సంవత్సరాలుగా జిల్లాలోనే ఉచిత ఆర్.టి. సి బస్ లలో ప్రయాణం ద్వారా రూ.1292 కోట్ల మేర లబ్ధి చేకూరడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ద్వారా మహిళల గౌరవాన్ని మరింత పెంచామని, పద్దెనిమిది యేళ్ళు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం విశిష్ట విధానాలు అమలు చేస్తోందన్నారు.మహిళలకు ఇప్పటి వరకు గత రెండు సంవత్సరాలలో మూడు విడతలుగా వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం పంపిణీ చేసిందని,మొదటి విడతగా 58.90 లక్షల రూ.లు,రెండవ విడతగా 9.81 కోట్ల రూ.లు,నేడు మూడవ విడతగా 10.49 కోట్ల రూ.లు జిల్లాలోని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిందని తెలిపారు.మహిళల గౌరవం పెంచేలా ఇందిరా మహిళ శక్తి చీరల ను పంపిణీ చేస్తుందని, గ్రామాల్లో 18 సం.లు నిండిన ప్రతి మహిళకు నేటి వరకు పంపిణీ పూర్తి అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, డిఆర్డిఓ నర్సింహులు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలల్లో రోబోటిక్స్ ప్రయోగాలపైన శిక్షణ

➢ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్.



నర్సంపేట నవంబర్ 25 (వుదయ ప్రతినిధి): ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు వరంగల్ జిల్లా లోని 9 ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.30 నిమిషాల వరకు 93 మంది ట్రైనర్లల ద్వారా దాదాపు 1300 మంది నర్సంపేట ప్రాంతీయ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోబోటిక్స్ పై శిక్షణ కార్యక్రమాన్ని సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్స్ లెన్స్ సౌజన్యంతో నిర్వహించినట్టు ప్రొఫెసర్ నవీన్ తెలిపారు. ఈ 9 పాఠశాలు జిల్లా విద్యాధికారి ద్వారా ఎంపిక చేయబడినవని ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, భౌతిక శాస్త్ర విభాగం అధిపతి, వర్క్ షాప్ ఇంచార్జ్ డాక్టర్ బైరి సత్యనారాయణ, తోపాటు వర్క్ షాప్ కమిటీ సభ్యులు రసాయన శాస్త్రం విభాగ అధిపతి డాక్టర్ కందాల సత్యనారాయణ, గణిత శాస్త్ర విభాగ అధిపతి ఆర్.రుద్రాణి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి.పూర్ణచందర్ పర్యవేక్షణలో భాగంగా నర్సంపేట పట్టణంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇటుకాలపల్లిని సందర్శించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులతో మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను పరిశోధనలపై ఆసక్తి రేకించేలా చేస్తాయని ఇలాంటి కార్యశాలలకు పాఠశాల తరఫున పూర్తి సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, పింగిళి మహిళా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మరియు సోహం అకాడమీ నుంచి ట్రైనర్లు 93 మంది నర్సంపేట ప్రాంతీయ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శిక్షణ నిర్వహించి రోబోటిక్స్ పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ రోబోటిక్స్ అనేది రోబోల రూపకల్పన, నిర్మాణం, ఆపరేషన్, అనువర్తనాల, గురించి తెలిపే ఇంజనీరింగ్ సాంకేతికత అని వీటిపై విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి అవగాహన, ఆసక్తిని కల్పించాలని తెలియజేశారు. వర్క్ షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ బైరి సత్యనారాయణ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక యుగంలో కీలకమైన రోబోటిక్స్ రంగంలో నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో భవిష్యత్తులో రోబోటిక్ సైన్స్ లో మెంటారుగా ఎదగడానికి అవకాశం కల్పించడం, సిద్ధాంతపరమైన జ్ఞానంతో పాటు, హ్యాండ్స్-ఆన్ ప్రాజెక్టులు మరియు రోబోటిక్ కిట్లతో పాటు సీనియర్ విద్యార్థుల ప్రత్యక్ష పర్యవేక్షణ మరియు మార్గదర్శకత్వంలో సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పించడం పాఠశాల విద్యార్థులకు కలుగుతుందని పేర్కొంటూ ఇందులో ఎన్నికైన విద్యార్థులకు హైదరాబాద్ లో శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సోహం అకాడమీ నుంచి కోర్సు కోఆర్డినేటర్ జస్వంత్ 9 పాఠశాలలను తిరిగి పర్యవేక్షించారు. జస్వంత్ మాట్లాడుతూ, సమగ్రమైన శిక్షణ కొరకు విద్యార్థులను బృందాలుగా విడగొట్టి రోబోటిక్స్ యొక్క ప్రాథమిక సూత్రాలు, 21 రకాల రోబోటిక్ ప్రయోగాలను బోధించి తర్ఫీదు ఇవ్వడం, విద్యార్థులతో ఎవర్ రెడీ ట్రీమర్ బృందాన్ని ఏర్పాటు చేయడం, 7-స్థాయి సవాళ్లు వంటి పరిష్కారాలను విద్యార్థులకు వివరిస్తూ ప్రోత్సహించడం, ఆర్డ్వినో బోర్డులను ప్రోగ్రాం చేయడానికి విద్యార్థులను కార్యోన్ముఖులు చేయడంతో పాటు ఈ వర్క్ షాప్ లో పాల్గొనే విద్యార్థులు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందగలుగుతారని రోబోటిక్స్, దాని అనువర్తనాలపై ప్రాథమిక పరిజ్ఞానాన్ని నేర్చుకుంటారని ఇది విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. డిగ్రీ రోబోటిక్ విద్యార్థి బి.సంతోష్ మాట్లాడుతూ నేర్చుకోవడంతో పాటు నేర్పియడం కొత్త అనుభూతిని ఇచ్చిందని, తెలిసిన విద్య విషయాలను పంచుకుంటూ తెలియని విషయాలను తెలుసుకుంటూ ఇంకా ముందుకు సాగుతామని, పీర్ ఎడ్యుకేషన్ విధానం చాలా బాగుందని తెలియజేశారు. మా బృందంలో నైపుణ్య బదిలీ జరుగుతుందని, సీనియర్ల అనుభవాన్ని జూనియర్లకు అందించడం ద్వారా, మేము మరింత బలమైన మరియు సృజనాత్మకంగా తయారవుతున్నామని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు ప్రశ్నల ద్వారా తమ ఆసక్తిని తెలియచేసారని పాల్గొన్న విద్యార్థులందరికి సర్టిఫికెట్లు ప్రదానం చేసినట్టు ప్రిన్సిపాల్ మల్లం నవీన్ తెలియజేశారు.

# ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి చేయాలి

➢ కలెక్టర్ విజయేంద్ర బోయి



మహబూబ్ నగర్ 25 నవంబర్ (వుదయం ప్రతినిధి): హొహొహొహొహొహొహొహొఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు కేటాయించే ప్లాట్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. హొహొహొహొహొహొహొహొమంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, మిషన్ భగీరథ, సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండపూర్, తుమ్మలకుంట తండా, రేగడిపట్టి తండా, చిన్నగుట్ట తండా, శామగడ్డ తండా, ఒంటిగుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రం లో ఇండ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం, వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనం, పార్కులను, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, ఓవర్ హెడ్ ట్యాంక్, మిషన్ భగీరథ పైపులు వంటి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్వాసితులకు కేటాయించే స్థలంలో వసతుల కల్పనలో భాగంగా నిర్మిస్తున్న పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి తగు సూచనలు ఇచ్చారు. నిర్మాణ పనులను త్వరితగతిన ఎటువంటి అలసత్వం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్,హొఆర్డీవో నవీన్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యుత్,హొపంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో మహిళలకు అవగాహన సదస్సు కలెక్టర్



మహబూబ్ నగర్ 25 నవంబర్ (వుదయం ప్రతినిధి) మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింస వేధింపులు, మహిళలు ఇంట్లో, బయట హింసకు గురి కాకుండా అన్ని రంగాలలో, ముందంజలో ఉండాలని, మహిళలు ఎక్కడైనా హింసకు గురి అయితే మన జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వన్ స్టాప్ సెంటరు నిర్వహించడం జరుగుతుందని, మాహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181 కు కాల్ చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా,శిశు సంక్షేమ అధికారిణి జరీనా డి ఆర్ డి ఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

# వందేమాతరం గేయాన్ని రచించించి 150 సంవత్సరాలు పూర్తి...

- శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో వందేమాతర గీతాలాపన...
- ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు
- బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు



కోరుట్ల నవంబర్ 24 (వుదయం ప్రతినిధి) భారత జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ అభియాన్ జిల్లా కో కన్వీనర్ సుధవేని మహేష్ ఆధ్వర్యంలో వందేమాతర గేయాన్ని రచించి 150 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్లో సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ రావు బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ రచించిన ఈ గేయం మన దేశ స్వాతంత్ర పోరాటంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రణ నినాదంతో నిలిచిందని ఈ గేయం యావత్ దేశాన్ని ఉద్యమస్ఫూర్తితో నడిపించిందని ఈ గేయం బ్రిటిష్లను దేశం నుండి పారదోలెందుకు స్వాతంత్ర సమరయోధులకు ఎంతో ధైర్యాన్ని నింపిందని అందుకే 150 సంవత్సరాల సందర్భంగా ఇట్టి గేయాన్ని ప్రతి పల్లె పల్లెకు ప్రతి పౌరుడికి ప్రతి విద్యార్థిని విద్యార్థులకు చేరే విధంగా ప్రతి ఒక్కరి మదిలో దేశభక్తిని నింపే విధంగా కార్యక్రమాన్ని చేపట్టాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని అందుకే ప్రతి ఒక్కరు కూడా మన దేశం కొరకు ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో అభియాన్ కన్వీనర్ సుధవేని మహేష్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్లపల్లి సాగర్ ఎర్ర రాజేందర్ పార్లమెంటు పోకన్వీనర్ గుంతక సదాశివ్ మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ పెండం గణేష్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికేల నవీన్ సాగిడ మహేష్ సీనియర్ నాయకులు మాసం ప్రసాద్ తిరుమల వాసు గందె నవీన్ గిన్నెల శ్రీకాంత్ తోట రాజేశం గుద్దేటి రాజేందర్ రాధారం సత్యనారాయణ ఓం ప్రకాష్ కచ్చ మల్లేష్ మ్యాకల గణేష్ కంఠం శ్రీనివాస్ రాగం శెట్టి సాయి కృష్ణ కథలాపూర్ మండల సీనియర్ నాయకులు భారతీయ జనతా పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు భారతీయ జనతా యువమోర్చా వివిధ గోదార నాయకులు కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల క్షేత్ర స్థాయి పరిశీలన...

**ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్స్ తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలి...**

**అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత**



కోరుట్ల నవంబర్ 24 (వుదయం ప్రతినిధి) కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత అన్నారు మంగళవారం కోరుట్ల మండలంలోని జోగన్ పల్లి రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నా దృష్ట్యా రైతులు ధాన్యం ఆరబోసుకుని తేమ శాతం వచ్చేలా సహకరించాలన్నారు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు దళారులకు ధాన్యం అమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుని మద్దతు ధర పొందాలన్నారు ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేందుకు రైస్ మిల్లర్స్ అందరూ సహకరించాలన్నారు మిల్లర్స్ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా నాణ్యమైన గోనె సంచులు పంపాలన్నారు తేమ శాతంలో తేడాలు రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలన్నారు రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు సెంటర్ ఇంచార్జులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నో ఏళ్ల సమస్య శాశ్వత పరిష్కారానికి నిధుల మంజూరు చేసిన ప్రభుత్వ విప్...



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామం నుండి బొమ్మిన గ్రామానికి వెళ్లే మార్గంలో నూతన డ్రైనేజీ నిర్మాణానికి 16 లక్షల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క మంత్రి సీతక్క ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీనివాస్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశాడు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు మాట్లాడుతూ గంభీర్ పూర్ గ్రామానికి గతంలో 15 లక్షల ఎదుర్లను అదే డ్రైనేజీ నిర్మాణం కోసం మంజూరు చేయడం జరిగింది అని భూ యజమానుల నుండి సహకారం లేకపోవడంతో ఆ నిధులను గంభీర్పూర్ గ్రామంలోనే మరోచోట డ్రైనేజీ పనుల నిమిత్తం ఉపయోగించడం జరిగిందని తెలిపారు గతంలో ఎన్ని సార్లు గంభీర్పూర్ గ్రామం గురించి చర్చించారని డ్రైనేజీ నిర్మాణానికి ఇట్టి నిధులు సరిపోకపోతే ఇంకా కూడా నిధులు మంజూరు చేయుడానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారని కానీ డ్రైనేజీ నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చెప్పినట్లు కాయితీ నాగరాజు తెలిపారు గ్రామంలోని సమస్యలను తెలిపిన వెంటనే స్పందించిన ఎదురు మంజూరు చేసిన ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్కు గంభీర్పూర్ గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజయ్ రాష్ట్ర చేనేత కార్యదర్శి పులి హరిప్రసాద్ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కన్నడ గంగాధర్ మండల కార్యవర్గ సభ్యులు జవ్వాజి రవి, బి సుశీల అధ్యక్షులు లింగాగౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జవాజి చౌదరి లతోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదా నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ...

**యూసఫ్ నగర్ గ్రామంలో నూతన రోడ్డు ప్రారంభం...**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలలోని యూసఫ్ నగర్ వెంట్ పల్లి మండలంలోని చింతల పేట చౌలమద్ది గ్రామాలల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు విచ్చేశారు కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాంబర్ రోడ్డును మంగళవారం స్థానిక నాయకులు ప్రజలతో కలిసి ప్రారంభించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపడుతోందన్నారు అందులో భాగంగా ఇట్టి రోడ్డు గత ప్రభుత్వంలో మంజూరైన కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రాకపోవడం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా అవసరాల కోసం కాంట్రాక్టర్ తో మాట్లాడి రోడ్డు పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు అనంతరం యూసఫ్ నగర్ చింతల పేట చౌలమద్ది గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు ఇందిరా మహిళ శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించినట్లు తెలిపారు రేషన్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి స్థానిక నాయకులు లింబాద్రి మాజీ ఎంపీటీసీ గుగ్గిల ప్రియాంక సురేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి రాజకీయ పరిజ్ఞానం లేదు...

**ప్రజా సమస్యల పట్ల అవగాహన అసలే లేదు...**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు**



కోరుట్ల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి రాజకీయ పరిజ్ఞానం లేదని ప్రజా సమస్యల పట్ల అవగాహన అసలే లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు మంగళవారం కోరుట్లలో పత్రికా విలేకరులతో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా తాను తన కుటుంబ అవసరాలు తీర్చుకోగలిగానని హైదరాబాదులో రియల్ ఎస్టేట్ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలి కానీ కల్వకుంట్ల సంజయ్ అవగాహన లేక ఆవేశంతో రియల్ ఎస్టేట్ వ్యాపారి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కించపరుస్తున్నాడని రియల్ ఎస్టేట్ వ్యాపారం అనేది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లాగా దొంగ పాస్ పోర్టులు సృష్టించి అక్రమంగా ప్రజలను విదేశాలకు పంపి మోసగించినట్లు కాదన్నారు స్థిరాస్తి వ్యాపారానికి చట్టబద్ధత ఉందని ఇట్టి విషయంలో కూడా కనీస పరిజ్ఞానం లేకుండా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడడం శోచనీయమన్నారు కల్వకుంట సంజయ్ సోమవారం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు ఎకరానికి 90 పైసల చొప్పున పరిశ్రమల కోసం ఇస్తున్నాడని వారికి పరిశ్రమలు అవసరమని కానీ తెలంగాణలో 6000 రూపాయలకు ఇస్తున్నాడని సంజయ్ చెప్పాడని సంజయ్ కి ఏ మాత్రం అవగాహన ఉందో దీనిని బట్టే అర్థమవుతుందని గతంలో బాలానగర్ జీడిమెట్ల తదితర ప్రాంతాలు పారిశ్రామిక వాడలుగా ఉన్నాయని హైదరాబాద్ అభివృద్ధి చెంది విస్తరణ జరిగిన నేపథ్యంలో పారిశ్రామిక వాడల్ని నగరానికి దూరంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కాలుష్య నియంత్రణ మండలి కానివ్వండి ఇతరత్ర నిబంధనల మేరకు ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశ్రామిక ప్రాంతాల్ని నగరానికి దూరంగా ఏర్పాటు చేయడంలో భాగంగా పరిశ్రమల్ని తరలిస్తారని చెప్పారు సంజయ్ కి ఏ మాత్రం అవగాహన లేకుండా విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నాడని జువ్వడి కృష్ణారావు అన్నారు ఎమ్మెల్యే సంజయ్ కి ఏ మాత్రం అవగాహన ఉందో ఆయన తనకు తానే చెప్పుకుంటున్నాడని అన్నారు మెట్పల్లి ఖాదీ ప్రతిష్టానికి సంబంధించిన భూములు జగిత్యాల జిల్లా పూడూరు గ్రామంలో దేశ స్వాతంత్ర పోరాట సమయంలో ఖాదీ బోర్డు కోసం కొనుగోలు చేసిన భూములు 10 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని మీ తండ్రి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట విద్యాసాగర్ రావు కోటి రూపాయల పై చిలుకుకే సమీప బంధువులకు అమ్మి వేయడం వాస్తవం కాదని ప్రశ్నించారు అందులో ఎంత కమిషన్ తీసుకున్నారు అనేది జగమెరిగిన సత్యం దీనికి జవాబు చెప్పు సంజయ్ అని జవ్వాడి కృష్ణారావు అన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోకాపేట ప్రాంతంలో 100 కోట్లకు ఎకరం భూమి కానీ నేడు అదే కోకాపేటలో 170 కోట్లకు ఎకరం అమ్ముడుపోయిందని 100 కోట్ల కంటే 70 కోట్లు ఎక్కువ వచ్చాయని దీన్ని కూడా విమర్శించిన సంజయ్ కి ఏమాత్రం అవగాహనా ఉందొ ప్రజలకు అర్థం అవుతుందని కృష్ణారావు అన్నారు ఇది రియల్ ఎస్టేట్ వ్యాపారం హైదరాబాదు లో అభివృద్ధి చెందినట్టే కదా ఈ మాత్రం పరిజ్ఞానం లేకుండా ఆయన మాట్లాడడం ఎంతవరకు సమంజసమని జువ్వడి కృష్ణారావు ప్రశ్నించారు

# కోటి మంది మహిళలను కోటిశ్వరులుగా చెయ్యడమే ప్రభుత్వం లక్ష్యం...

**మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది...**

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల నవంబర్ 25 (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ ప్రజా పాలన ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా అడుగులు వేస్తుందని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అన్నారు జగిత్యాల కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో నిర్వహించిన వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విచ్చేశారు జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 2 కోట్ల 12 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కును పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం కు ముందు స్వాతంత్ర్యం తర్వాత ఇందిరమ్మ కుటుంబం చేసిన త్యాగం పాలన విధానం వెలకట్టలేనిదన్నారు దేశంలో తొలి మహిళ ప్రధానిగా ఉక్కు మహిళగా ఇందిరమ్మ ఖ్యాతి గడించిందన్నారు ఇందిరమ్మ పాలనలో రాజ భరణాల రద్దు గరిబీ హటావో బ్యాంకుల జాతీయకరణ లాంటి ప్రజా ఉపయోగ విధానాలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశ అభివృద్ధికి బాటలు వేశారన్నారు గతంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రతి గ్రామంలో చెప్పటారని ప్రస్తుతం తిరిగి మళ్ళీ ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టెందుకు ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందిస్తుందన్నారు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండే రాష్ట్రంలో పండగ వాతావరణం ఏర్పడిందన్నారు అప్పటి నుండి మొదలు నేడు ఇందిరమ్మ చీరెల పంపిణి తో పండగ కళ రెట్టింపు అయ్యిందన్నారు మహిళా కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు అలాగే పెట్రోల్ బంక్ ల ఏర్పాటు ఆర్టీసీ బస్సులు సోలార్ ప్లాంట్ లు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు యూనిఫామ్ ల స్టిచ్చింగ్ మహిళా సంఘాలకే అప్పగించడం జరిగిందన్నారు స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఎన్నికల తర్వాత గ్రామాల అభివృద్ధి కి నిధుల వరద ప్రారంభం అవుతుందన్నారు అలాగే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకునే వారికి పురోగతి ఆధారంగా లక్ష రూపాయల వరకు రుణ సహాయం అందేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్ ఆర్డీవో రఘువరన్ కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు మండల సమాఖ్య సభ్యులు సత్తవ్వ గంగాభవాని భాగ్యలక్ష్మీ సమత నాయకులు నారపాక రమేష్ శీలం రమేష్ మారుతి ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత....

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

మెట్ పల్లి నవంబర్ 25 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ కేంద్రంలో ఇబ్రహీంపట్నం మండలం మెట్ పల్లి మండలం మెట్ పల్లి పట్టణానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఇబ్రహింపట్నం మండలానికి సంబంధించి 35 మెట్ పల్లి మండలానికి సంబంధించి 57 మెట్ పల్లి పట్టణానికి సంబంధించి 34 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎదిరి చూస్తున్న పేదింటి కల ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు కావున ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని ఇంటి నిర్మాణాలు ఏవిధంగా జరిగితే ఆ విధంగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు

# మాదాపూర్ గ్రామంలో ఇందిరమ్మ మహిళా శక్తి చేరెల పంపిణీ...

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం**



కోరుట్ల నవంబర్ 25 (వృదయం ప్రతినిధి) కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఆధ్వర్యంలో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అలాగే ఎంతో మంది ఆడబిడ్డలకు మేలు జరుగుతుందని అన్నారు రేవంత్ రెడ్డి ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మహిళలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నాయకులు కృష్ణారెడ్డి పడాల లచ్చయ్య మల్లారెడ్డి తిరుపతి హబీబ్ పాషా పంచాయతీ సెక్రటరీ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ...

- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ...
- ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ ఇందిరమ్మ చీరల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం...
- జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల నవంబర్ 25 (వృదయం ప్రతినిధి) జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల అర్బన్ మండలానికి చెందిన 21 మంది ఆడబిడ్డలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 31 మంది ఆడబిడ్డలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అలాగే జగిత్యాల అర్బన్ మండలానికి చెందిన 9 మంది ఆడబిడ్డలకు మంజూరైన 9 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మీ చెక్కులను అలాగే జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 69 మంది లబ్ధిదారులకు మంజూరైన 69 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు జగిత్యాల అర్బన్ మండలానికి చెందిన 7 గురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయలు విలువ గల చెక్కులను జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 50 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13 లక్షల విడుదల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ నిరుపేదలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందని ఆరోగ్యశ్రీ లో వ్యాధుల చికిత్సకు అదనంగా రోగాలు చేర్చడం జరిగిందని ఆరోగ్య శ్రీ ఆసుపత్రులను కూడా పెంచడం జరిగిందన్నారు అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని నూతన రేషన్ కార్డులు మంజూరు తో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్రంలో అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయన్నారు ఈజిఎస్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు అత్యధికంగా జగిత్యాలకు మంజూరు చేయటం జరిగిందని జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి మరిన్ని నిధులు మంజూరు కు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్మోహన్ ఎంపీడీవో లు రమాదేవి విజయ లక్ష్మి ఎంపీఓ వాసవి నాయకులు దామోదర్ రావు బాల ముకుందం సురేందర్ రావు నక్కల





రవీందర్ రెడ్డి మహేష్ రాజేశ్వర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి బిక్షపతి గంగాధర్ అర్బన్ రూరల్ మండల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు మహిళలు యువకులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి...



కోరుట్ల నవంబర్ 25 (వృదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని రైతు వేదికలో కోరుట్ల నియోజకవర్గ స్థాయి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గంలో 2766 స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 2 కోట్ల 58 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కును పంపిణీ చేశారు మహిళాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు రాష్ట్రంలో మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం మహిళలకు పెట్రోల్ బంక్ ల ఏర్పాటు ఆర్టీసీ బస్సులు సోలార్ ప్లాంట్ స్కూల్ యూనిఫామ్ లు మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని తెలిపారు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం అమలు చేయడం జరిగిందని తెలిపారు వడ్డీలేని రుణాల పంపిణీ పై మహిళలందరికి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి ఎంపిడివో రామకృష్ణ సంబంధిత అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు జిల్లా మండల గ్రామ సమాఖ్య సభ్యులు సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం...

**మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది...**

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**





జగిత్యాల నవంబర్ 25 (వృదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా అడుగులు వేస్తుందని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అన్నారు జగిత్యాల కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ హాజరయ్యారు జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గంలో 3612 స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 2 కోట్ల 12 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కును పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కు ముందు స్వాతంత్ర్యం తర్వాత ఇందిరమ్మ కుటుంబం చేసిన త్యాగం పాలన విధానం వెల కట్టలేనిదన్నారు దేశంలో తొలి మహిళ ప్రధానిగా ఉక్కు మహిళగా స్వర్గీయ ఇందిరమ్మ ఖ్యాతి గడించిందన్నారు ఇందిరమ్మ పాలనలో గరిబీ హటావో బ్యాంకుల జాతీయాకరణ లాంటి ప్రజా ఉపయోగ విధానాలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశ అభివృద్ధికి బాటలు వేశారన్నారు మహిళాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఎన్నికల తర్వాత గ్రామాల అభివృద్ధి కి నిధుల వరద ప్రారంభం అవుతుందన్నారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందిస్తుందన్నారు లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని అధికారులు బిల్లులు తొందరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండే రాష్ట్రంలో పండగ వాతావరణం ఏర్పడిందన్నారు అప్పటి నుండి మొదలు నేడు ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ తో పండగ కళ రెట్టింపు అయ్యిందని తెలిపారు మహిళలకు అందిస్తున్నా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అనంతరం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటుందని మహిళలకు పెట్రోల్ బంక్ ల ఏర్పాటు ఆర్టీసీ బస్సులు సోలార్ ప్లాంట్ స్కూల్ యూనిఫామ్ లు మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని తెలిపారు వడ్డీలేని రుణాల పంపిణీ పై మహిళలందరికి అవగాహన కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్ సంబంధిత అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు జిల్లా మండల గ్రామ సమాఖ్య సభ్యులు సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం...



జగిత్యాల నవంబర్ 25 (వృదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం ను నిర్వహించారు ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో మహిళలపై గృహ హింస స్త్రీ లపై అత్యాచారాలు లైంగిక వేధింపులు నానాటికి అధికమవుతున్నాయని వీటన్నింటినీ అరికట్టే ప్రయత్నంలో 1999 డిసెంబర్ 17న ఐక్య రాజ్య సమితి ఒక తీర్మానం చేసి ప్రతి ఏటా నవంబర్ 25 న స్త్రీల హక్కుల పరిరక్షణ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం పాటించాలని తీర్మానం చేసిందన్నారు 2030 నాటికీ మహిళలపై అన్ని రకాల హింసలను నిర్మూలించాలనే లక్ష్యం ను సాధించాలని సభ్య దేశాలకు ఐక్య రాజ్య సమితి పిలుపు నిచ్చిందని పేర్కొన్నారు గృహ హింస లైంగిక వేధింపుల నివారణ నిషేధ పరిష్కార చట్టం తో పాటు వివిధ మహిళా చట్టాలపై సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు వివిధ రంగాల్లో రాణిస్తున్న 16 మంది మహిళలను సన్మానించారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు పిసీ హన్మంత్ రెడ్డి పూసాల అశోక్ రావు కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ సీనియర్ సిటిజన్స్ మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ మహిళా జేఏసి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి బీసీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు బక్కశెట్టి లక్ష్మి కరుణ రాధ తదితరులు పాల్గొన్నారు

# సర్వే నెంబర్ 437 ప్రభుత్వ భూమి పరిసర ప్రాంత భూముల్లో మొరం గ్రావెల్ తీయుటకు అనుమతి లేదు...



జగిత్యాల నవంబర్ 25 (వృదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్ (రెవెన్యూ) గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 437 పరిసర ప్రాంత ప్రభుత్వ పట్టా భూములలో మొరం గ్రావెల్ తీయుటకు అనుమతి లేదని జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులు తెలిపారు అనుమతులు లేకుండా అక్రమంగా మొరం గ్రావెల్ తరలించిన నిబంధనలు అతిక్రమించిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని అందుకు ఉపయోగించిన వాహనాలను జప్తు చేయబడునని జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు

# జగిత్యాల డిసిసి అధ్యక్షులు సన్మానం...



కోరుట్ల నవంబర్ 25 (వృదయం ప్రతినిధి) ఇటీవల జరిగిన డిసిసి అధ్యక్షుల నియామకంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందయ్య ఎన్నికయ్యారు మంగళవారం కోరుట్ల పట్టణ డీలర్లు నందయ్య కు పూలమాలలు వేసి శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నంత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు ఈ సన్మాన కార్యక్రమంలో అధ్యక్షులు జేరుపోతుల శంకర్ మగ్గిడి వెంకటి ఎల్లంకి రమేష్ నూనె నవీన్ శ్రీపతి పరమేశ్వర్ గుడ్ల శ్రీనివాస్ ఆడెపు సతీష్ శ్రీమన్నారాయణ తాటికొండ అశోక్ కుంచెం వెంకటేష్ ఇంతియాజ్ కోరుట్ల పట్టణ డీలర్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలిపారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ డీకే అరుణ




మక్తల్ నవంబర్ 25(వృదయం ప్రతినిధి): నారాయణపేట పట్టణానికి చెందిన ఇద్దరికీ ఉట్కూర్ మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన ఒకరికి పాలమూరు ఎంపి డి కే.అరుణ బుధవారం తన క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.వైద్య ఖర్చుల నిమిత్తం బిజ్వార గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి కి 60వేల రూపాయల చెక్కు,అలాగే నారాయణపేట పట్టణానికి చెందిన కమలాపూర్ సదానందకు 15 వేలు,దావాల్జి కి 5వేల రూపాయల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపి.సూచించారు.పేదవారికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎంపి అరుణమ్మకు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు నాయకులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీ...

**సబ్ ఇన్స్పెక్టర్ రాంచంద్రం**



కోరుట్ల నవంబర్ 25 (వృదయం ప్రతినిధి) జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ అయిలాపూర్ రోడ్డులో గల బ్రిడ్జిపై కోరుట్ల పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ 2 రాంచంద్రం వాహన తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయవద్దని కారు నడిపేవారు సీటు బెల్టు లేకుండా ప్రయాణం చేయకూడదని అవగాహన కల్పించారు అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ రాంచంద్రం మాట్లాడుతూ వాహనదారులు వ్యక్తిగత సేఫ్టీ కొరకై టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించారని అలాగే ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలు నడపాలని కోరారు ఇట్టి వాహన తనిఖీలు సబ్ ఇన్స్పెక్టర్ రాంచంద్రం తోపాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# శవాల దగ్గర పెట్టే పాట కాదు భగవద్గీత

నారాయణపేట టౌన్ నవంబర్ 25(వృదయం ప్రతినిధి): శవాల దగ్గర పెట్టే పాట కాదు భగవద్గీత అని శక్తిపీఠం వ్యవస్థాపకులు పూజ శ్రీ డాక్టర్ శాంతానంద స్వామీజీ పురోహిత్ అన్నారు. శక్తి పీఠం ఆధ్వర్యంలో గీతా జయంతిని పురస్కరించుకొని గీతా జ్ఞాన యజ్ఞం భగవద్గీత సప్తాహ ప్రవచనంలో భాగంగా భగవద్గీత పారాయణం మంగళవారం ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా గీతా జయంతిని పురస్కరించుకొని గీతా జ్ఞాన యజ్ఞం భగవద్గీత సప్తాహం సాయంత్రం 7 గంటల నుండి 8గంటల వరకు శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా స్వామి శాంతానంద పురోహిత్ విచ్చేసిన భక్తులకు భగవద్గీత ప్రవచనం చేస్తూ జీవితాన్ని వెలిగించే జ్యోతి గీత అన్నారు.మనసును మేల్కొలిపే మహావాక్యం గీత అని గుర్తు చేశారు.

# 7 వ చిన్ననటి తరహా నీటి వనరుల గణన పై శిక్షణా కార్యక్రమం



మహబూబ్ నగర్ నవంబర్ 25(వుదయం ప్రతినిధి) :7 వ చిన్న నీటి తరహా నీటి వనరుల గణన పకడ్బందీ గా నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు.ఏడవ చిన్న తరహా నీటి వనరుల గణన పై మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో గణకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ ఈ గణనకు 2023- 24 సంవత్సరం నకు ప్రామాణికంగా పేపర్ రహితముగా మొబైల్ యందు ప్రత్యేకముగా రూపొందించిన యాప్ ద్వారా గణన చేయడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమం గణకులకు గణాంక అధికారి రంగారావు శిక్షణ ఇవ్వడం జరిగింది.జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ మాట్లాడుతూ ఈ గణనలో గణకులుగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, గ్రామ పరిపాలన అధికారులు, ఇతరులను తీసుకొని ఇట్టి గణనను నవంబర్ 25 నుండి దేవబర్ 20 వరకు నిర్వహించనున్నారు. ఇట్టి కార్యక్రమంలోఅసిస్టెంట్ డైరెక్టర్ ఐమావతి ,గణాంక అధికారి నర్సింహులు , ఉప గణాంక అధికారులు, మండల గణాంక అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించండి

◆ కమిషనర్ కు ఆర్టిపి సభ్యులు పోషల్ రాజేష్ వినతి



నారాయణపేట టౌన్ నవంబర్ 25(వుదయం ప్రతినిధి) : రోడ్ సేఫ్టీ లో భాగంగా నారాయణపేట లోని ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టిపి సభ్యులు పోషల్ రాజేష్ మున్సిపల్ కమిషనర్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. రోడ్ సేఫ్టీ లో భాగంగా నారాయణపేటలో ట్రాఫిక్ ఇబ్బందులు కాకుండా పార్కింగ్ సమస్యలు తీర్చడానికి పరిష్కారం చేయమని కమిషనర్ పోషల్ రాజేష్ కోరారు.నారాయణపేటలో చెట్లు ఏపుగా పేరిగి రోడ్డుపైకి వచ్చాయని అలా వచ్చిన చెట్లను రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని తీయించాలని కోరారు. ముఖ్య కూడలి దగ్గర ఉన్న చౌరస్తాలలో స్పీడ్ బ్రేకర్లను అమర్చాలని సెంటర్ చౌరస్తాలో ఉన్న ఇనుపరాడులను తొలగించాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. కమిషనర్ దీనికి సానికూలంగా స్పందించి వెంబడే ఈ పనులను పూర్తి చేస్తామని ఆర్టిపి సభ్యులు రాజేష్ కి హామీ ఇచ్చారు. కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో కాంగ్రెస్ నాయకులు వాజిద్, సీతారాం రెడ్డి ఇతర నాయకులు ఉన్నారు.

# శవాల దగ్గర పెట్టే పాట కాదు భగవద్గీత

➢ పూజ్యశ్రీ డాక్టర్ స్వామి శాంతానంద పురోహిత్

నారాయణపేట టౌన్ నవంబర్ 25(వుదయం ప్రతినిధి): శవాల దగ్గర పెట్టే పాట కాదు భగవద్గీత అని శక్తిపీఠం వ్యవస్థాపకులు పూజ శ్రీ డాక్టర్ శాంతానంద స్వామీజీ పురోహిత్ అన్నారు. శక్తి పీఠం ఆధ్వర్యంలో గీతా జయంతిని పురస్కరించుకొని గీతా జ్ఞాన యజ్ఞం భగవద్గీత సప్తాహ ప్రవచనంలో భాగంగా భగవద్గీత పారాయణం మంగళవారం ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా గీతా జయంతిని పురస్కరించుకొని గీతా జ్ఞాన యజ్ఞం భగవద్గీత సప్తాహం సాయంత్రం 7 గంటల నుండి 8గంటల వరకు శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ



డా స్వామి శాంతానంద పురోహిత్ విచ్చేసిన భక్తులకు భగవద్గీత ప్రవచనం చేస్తూ జీవితాన్ని వెలిగించే జ్యోతి గీత అన్నారు.మనసును మేల్కొలిపే మహావాక్యం గీత అని గుర్తు చేశారు.శవాల దగ్గర పెట్టే పాట కాదు భగవద్గీత అని జీవించి ఉండగానే జీవనాన్ని మార్చే శాస్త్రం అది అని భక్తులకు ప్రవచనం చేసారు. అనంతరం మంగళహారతి శక్తి పీఠం స్వామీజీ చేతులమీదుగా విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాద ఫలవితరణ ఇచ్చి భక్తులందరికీ ఆశీర్వచనములు అందించారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

➢ మహబూబ్ నగర్ డిఎస్పీ పి వెంకటేశ్వర్లు

మహబూబ్ నగర్ 25 నవంబర్ (వుదయం ప్రతినిధి): జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు మహబూబ్నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది. ఈ డ్రైవ్‌లో ఇన్స్పెక్టర్ ఇజజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పాల్గొని మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ వంటి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని గుర్తించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 35 ద్విచక్ర వాహనాలను గుర్తించి, వాహనాలు నడిపిన మైనర్లను వారి తల్లిదండ్రులతో కలిసి టూ టౌన్



పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. అనంతరం డిఎస్పి వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరాన్ని మైనర్లకు, తల్లిదండ్రులకు వివరించారు. ఈసారి కేసులపై ఫైన్ విధించి ముగిస్తున్నట్లు, ఇకముందు ఈ తరహా నిబంధనల ఉల్లంఘన కనిపిస్తే వాహనాలను సీజ్ చేసి, లైసెన్స్ రద్దు చేసే చర్యలు తీసుకోబడతాయని డిఎస్పి తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, మైనర్లకు వాహనాలు అప్పగించకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

# హోం వర్క్ చేయలేదని ఐదేళ్ల బాలుడికి దారుణమైన శిక్ష.

**బాలుడిని చెట్టుకు వేలాడదీసిన వైనం**



నారాయణ్‌పుర్ : విద్యార్థులు హోం వర్క్ చేయకపోతే.. టీచర్లు శిక్ష విధించడం సాధారణమే. రెండు దెబ్బలు వేయడమో.. లేక ఏదైనా చిన్న శిక్ష విధిస్తుంటారు. కానీ, ఇక్కడ ఇద్దరు టీచర్లు మాత్రం మితిమీరి.. అమానవీయంగా ప్రవర్తించారు. హోం వర్క్ చేయలేదని ఐదేళ్ల బాలుడికి దారుణమైన శిక్ష విధించారు. ఆ బాలుడిని చెట్టుకు వేలాడదీశారు. సూరజ్‌పుర్ జిల్లా నారాయణ్‌పుర్‌లోని హంసవాణి విద్యామందిర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికుల్లో ఒకరు ఈ ఉదంతాన్ని వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ చర్యకు పాల్పడిన టీచర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాల వద్ద పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. దీనిపై జిల్లా విద్యాశాఖ స్పందిస్తూ.. దీనిపై దర్యాప్తునకు ఆదేశించామని.. సమగ్ర విచారణ జరుపుతామని పేర్కొంది. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. కాగా, పాఠశాలకు చెందిన సుభాష్ శివహరే అనే వ్యక్తి ఈ చర్యను సమర్థిస్తూ మాట్లాడటం గమనార్హం. ఇది చిన్న శిక్ష అని.. విద్యార్థుల్లో భయం కలిగించేందుకు ఇలా చేశామని వ్యాఖ్యానించాడు. సుభాష్ వ్యాఖ్యలు గ్రామస్థుల ఆగ్రహాన్ని మరింత పెంచాయి.

# మహిళలు స్వయం సమృద్ధిగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

**సిద్దిపేట లో 3129 మహిళా సంఘాలకు 3,61,00,000 చెక్కును ఎమ్మెల్యే హరీశ్ రావు, జిల్లా కలెక్టర్ హైమావతి అందజేత**

సిద్దిపేట, నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం సిద్దిపేట ఐడిఓసి సమావేశ మందిరంలో సిద్దిపేట నియోజక వర్గంలోని 3129 మహిళా సంఘాలకు 3,61,00,000 చెక్కును సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, జిల్లా కలెక్టర్ కె. హైమావతి లు మహిళలకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిష్ రావు మాట్లాడుతూ, మహిళకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, ఇప్పటికే రుణాలకు తీసుకున్న మహిళలు అ రుణానికి వడ్డీ కట్టినట్లయితే ఈ



చెక్కు జమైన తర్వాత తిరిగి మహిళా సభ్యులకు చెల్లించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, ఎక్కడైనా పండుగ వాతావరణం నెలకొందంటె అది మహిళలతోనే సాధ్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నఅభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని. ఇప్పటికే జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం నిర్వహించడం జరిగిందని, ఇప్పుడు వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 2023 నుండి ఆగస్ట్ 2024 వరకు 15,310 మంది మహిళా సంఘాలకు 28.97 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని, సెప్టెంబర్ 2024 నుండి జనవరి 2025 వరకు 14262 మంది స్వయం సహాయక సంఘాలకు 15 కోట్ల58 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. రూరల్ ఏరియాలోని 199624 మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి లో భాగంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగిందని. జిల్లాలో ఈ సంవత్సరం 26,721 రేషన్ కార్డులు దినిలో 74,386 సభ్యులకు ప్రతినెల 446 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, 12500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, ఇందులో 9,090 ఇండ్లు వివిధ దశలో ఉన్నాయని తెలిపారు. ఇళు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాలను ఇప్పించి వారికి సొంతింటి కలను సాకారం చేయడంలో భాగస్వాములను చేస్తున్నారని అన్నారు. మహలక్ష్మి గ్యాస్ సిలండర్ పథకం క్రింద 1,79,791 మందికి సబ్సిడి అందిచడం జరుగుతుందని, గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి నెల 200 యూనిట్ల చొప్పున 2,06,000 మందికి లబ్ధి చేకూరుతుందని, ఈ సంవత్సరం 3,20,379 మందికి రైతు బరోసా ద్వారా 355 కోట్లు పంపిణీ చేశామని తెలిపారు. హుస్నాబాద్ మండలం మహ్మద్ పూర్ గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కొరకు రాష్ట్ర ప్రభుత్వం 30 లక్షలను డిపాజిట్ చేసిందని. మరియు జిల్లాలోని అన్ని మండలాల్లో మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి అద్దె బస్సులు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రబాకర్ గారు హామీ ఇచ్చారని తెలిపారు.మహిళలు ఎవరిపై ఆధారపడకూడదని, స్వయం సమృద్ధితో ఉన్నతంగా ఎదగాలని, పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి సహకారం అందించడం జరుగుతుందని, ఔత్సాహికులైన మహిళలకు ఆర్థిక తోడ్పాడుకు శిక్షణను ఇప్పించడం జరుగుతుందని అన్నారు. గోడౌన్ లు కట్టుకోవడనికి స్థలం గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీఓ సదానందం, అడిషనల్ డిఆర్డిఓ, ఫాక్స్ చైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**- మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి కింద రూ.304 కోట్ల రుణాలు విడుదల**

**- ?హుస్నాబాద్‌లోని 5,329 సంఘాలకు రూ.5.66 కోట్ల చెక్కులు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**


హుస్నాబాద్ ,నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో మహిళా ఆర్థిక సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి' పథకం కింద స్వయం సహాయక సంఘాలకు (ఎస్.హెచ్.జి) రూ.304 కోట్ల వడ్డీలేని రుణాలను విడుదల చేసింది. దీనికి సంబంధించిన నిధులను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్నారు.

?ఈ నేపథ్యంలో, హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన ఏడు మండలాల్లోని మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై, మహిళా సంఘాలకు చెక్కులను పంపిణీ చేశారు. ?7 మండలాలకు రూ.5.66 కోట్ల ఆర్థిక చేయూత?హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలో గల 5,329 స్వయం సహాయక సంఘాలకు (ఎస్.హెచ్.జి) మొత్తం రూ.5 కోట్ల 66 లక్షల 16 వేల విలువైన వడ్డీలేని రుణాల చెక్కులను మంత్రి అందజేశారు వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుంది: మంత్రి పొన్నం ప్రభాకర్ ?ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూఆడబిడ్డలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు రూ.304 కోట్ల వడ్డీలేని రుణాలను మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు రూ.5.66 కోట్ల చెక్కులను అందించడం జరిగిందన్నారు. "రాష్ట్రంలో పరిశ్రమలకు లోన్లు ఇవ్వడానికి బ్యాంకర్లు ముందుకు రాకపోయినా, మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి. ప్రభుత్వం ఎన్ని కోట్లు అయినా లోన్‌గా ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఆ రుణాలపై వడ్డీని కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది," అని మంత్రి హామీ ఇచ్చారు. 18 సంవత్సరాలు పైబడిన మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో చేరి ఆర్థికంగా ఎదగాలని ఆయన



పిలుపునిచ్చారు మండలాల వారీగా పంపిణీ చేసిన రుణాల వివరాలు కింద విధంగా ఉన్నాయి హుస్నాబాద్ మండలం లో 445 గ్రుపులకు 46.00 లక్షలు, అక్కన్నపేట మండలంలో 754 గ్రుపులకు 85.00 లక్షలు,కోహెడ మండలంలో 964 గ్రుపులకు 1 కోటి 18 లక్షలు, చిగురుమామిడి మండలంలో 821 గ్రుపులకు 86.00 లక్షలు, సైదాపూర్ మండలంలో 703 గ్రుపులకు 86.00 లక్షలు, ఎల్కతుర్తి మండల లో 775 గ్రుపులకు 74 లక్షల 42 వేలు,భీమదేవరపల్లి మండలంలో 867 గ్రుపులకు 85 లక్షల 16 వేలు మంజూరు అయ్యాయి.ప్రభుత్వం తమకు వడ్డీలేని రుణాలు మంజూరు చేయడం పట్ల మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ డీకే అరుణ




మక్తల్ నవంబర్ 25(వుదయం ప్రతినిధి): నారాయణపేట పట్టణానికి చెందిన ఇద్దరికీ ఉట్కూర్ మండలం బిజ్వార్ గ్రామానికి చెందిన ఒకరికి పాలమూరు ఎంపి డి కే.అరుణ బుధవారం తన క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.వైద్య ఖర్చుల నిమిత్తం బిజ్వార గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి కి 60వేల రూపాయల చెక్కు,అలాగే నారాయణపేట పట్టణానికి చెందిన కమలాపూర్ సదానందకు 15 వేలు,దావాల్జి కి 5వేల రూపాయల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపి.సూచించారు.పేదవారికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎంపి అరుణమ్మకు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటితో కారు క్లీనింగ్. హైదరాబాద్‌లో వ్యక్తికి రూ.10వేలు జరిమానా

హైదరాబాద్: జలమండలి సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన ఓ వ్యక్తికి అధికారులు జరిమానా విధించారు. ఈ ఘటన బంజారాహిల్స్‌లో చోటుచేసుకుంది. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి బంజారాహిల్స్ ప్రధాన రహదారిపై వెళ్తుండగా.. రోడ్డు నంబర్ 12లో ఓ వ్యక్తి జలమండలి సరఫరా చేసే నీటితో కారును కడుగుతూ కనిపించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన జలమండలి ఎండీ.. తాగునీటిని ఇలా ఇతర అవసరాలకు వినియోగించొద్దని హెచ్చరించారు. అంతేకాకుండా ఆయనకు నోటీసు ఇచ్చి జరిమానా విధించాలని సంబంధిత మేనేజర్‌ను ఆదేశించారు. దీంతో ఆ వ్యక్తికి రూ10వేల జరిమానా విధించారు. జలమండలి సరఫరా చేసే తాగునీరు ఇతర అవసరాలకు వినియోగిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలలో కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం

**42 శాతం నుంచి 22 శాతంకు తగ్గించి బి.సి గొంతు కోశారు.**
**అమలులో చాలా జిల్లాలలో 10 శాతం కూడా అమలు చేయలేదు.**
**నిప్పులు చెరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అద్యక్షులు ఆర్.కృష్ణయ్య**
**రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల దిగ్బంగం,రాస్తారోకో,నిరసనలకు పిలుపు**

హైదరాబాద్, నవంబర్ 25 (వుదయం ప్రతినిధి): నిన్న ప్రకటించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో బీసీలకు తీవ్ర అన్యాయం చేశారు. ఇప్పటికే బీసీ రిజర్వేషన్లను 42 శాతం నుంచి 22 తగ్గించి బీసీల గొంతు కోశారని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతుంటే ఇంకొక వైపు చాలా జిల్లాలో కేటాయించిన 22 శాతం కూడా అమలు చేయడం లేదని ఇది బి.సి.లను నట్టేట ముంచడమేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అద్యక్షులు ఆర్.కృష్ణయ్య విమర్శించారు.మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్కర్నూల్ జిల్లాలో 460 సర్పంచ్ పదవుల్లో బీసీలకు 83 మాత్రమే బి.సి.లకు కేటాయించారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలో 31 గ్రామ పంచాయితీల్లో ఒక సర్పంచ్ కూడా బీసీలకు దక్కని వైనం ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం గ్రామా పంచాయితీ 473లలో బి.సి.లకు 23 మాత్రమే కేటాయించిన కేవలం 11శాతమే సర్పంచ్ పదవులు కేటాయించి దగా చేసారు. అలాగే ఖమ్మం జిల్లాలో కూడా 10 శాతం దాటలేదు.పంచాయతీ ఎన్నికల్లో ఎటువంటి శాస్త్రీయత లేకుండా అధికారులు బీసీ రిజర్వేషన్లను ఖరారు చేశారు. జిల్లాను యూనిట్ గా తీసుకొని అధికారులు చేసిన మూలంగా బీసీలకు గతంలో జరిగిన పంచాయితీ ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో తీరని తప్పుడు విదానాల జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన 42శాతం బీసీ రిజర్వేషన్ల మాట నష్టం దేవుడెరుగు కానీ, ఉన్న బీసీ రిజర్వేషన్లకి ప్రభుత్వం గండికొడుతుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సర్పంచ్, వార్డు సభ్యులకు బీసీ రిజర్వేషన్లను అతితక్కువగా కేటాయించడం మోసం చేయడం కాదా? 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 18 నుంచి 22 శాతం వరకు రిజర్వేషన్లను అమలు చేశారని, తాజా ఎన్నికల్లో 16 నుంచి 20శాతం వరకే రిజర్వేషన్లు కేటాయించారని ఆరోపిం చారు. అనేక డివిజన్లు, మండలాల్లో బీసీలకు ఒక్క సర్పంచ్ సీటు కూడా రిజర్వ్ కాలేదని, మండలాల వారీగా చూస్తే పలు జిల్లాలో అనేక మండలంలో గత ఎన్నికల్లో కన్నా బీసీ కోటాను తగ్గించారు. బీసీ రిజర్వేషన్ కోటాను తగ్గించి జనరల్ కోటా రిజర్వేషన్ పెంచారని, బీసీలకు రావాల్సిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెట్టే కుట్ర జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన అన్ని రిజర్వేషన్ వివరాలను సేకరిస్తున్నాం, అతి త్వరలోనే తమ కార్యవరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం 10 జిల్లాల్లో ఒక్క సర్పంచ్ స్థానం కూడా బీసీలకు దక్కలేదు. వివరాలు ఇలా మండలాలు -27 యున్నవి. ఇది చాలా దుర్మార్గమైన విషయం. ఖమ్మం జిల్లాలో రఘునాథపాలెం, తిరుమలాయపాలెం. నల్గొండ జిల్లాలో దామరచర్ల, నేరేడుగొమ్ము, సూర్యాపేట జిల్లాలోచివ్వెంల, పాలకీడు. మంచిర్యాల జిల్లాలో భీమారం, కాసిపేట, కోటపల్లి, మందమర్రి, నెన్నెల. ఆదిలాబాద్ జిల్లాలో బజార్ హత్నూర్, మావల, నేరడిగొండ. సాత్నాల, సోనాల, సిరికొండ. భూపాలపల్లి జిల్లాలోమహాముత్తారం, పలిమెల. మహబుబబాద్ జిల్లాలో కేసముద్రం, కురవి, ఇనుగుర్తి, సీరోలు. డోర్నకల్, మరిపెడ. ఆసిఫాబాద్ జిల్లాలో బెజ్జూర్, నాగర్ కర్నూల్ జిల్లాలో అచ్చంపేట. రంగారెడ్డి అమనగల్లు లో ఒక్క గ్రామా పంచాయితీ కూడా బి.సి.లకు రిజర్వేషన్ దక్కలేదు.గ్రామాలు (జనాభా ఎక్కువగా ఉండడం, రొటేషన్ పద్ధతిలో కలిసిరావడం వల్ల) రిజర్వ్ కాగా.. కొన్ని మండలాల్లో ఒకటి, రెండు గ్రామాలే దక్కాయి. ఇప్ప టివరకు అందిన వివరాల ప్రకారం 27 మండలా ల్లోనైతే బీసీలకు ఒక్క సర్పంచ్ స్థానమూ దక్కలేదు. గతంలోనూ ఇదే పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారయ్యా యని, అప్పట్లోనూ బీసీలకు రిజర్వ్ కాని, మండలాలు ఉండేవని అధికారులు చెప్తున్నారు. కానీ ప్రస్తుతం బీసీ ఉద్యమం బలంగా యున్న బి.సి.లకు అన్యాయం జరిగింది. ఇది సహించరని నేరమన్నారు.నష్టపోకుండా వెంటనే దిదుబాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.సర్పంచ్ రిజర్వేషన్లను జిల్లాలో యూనిట్ గా కాకుండా మండల యూనిట్ గా తీసుకోవాలి.సీట్లు కేటాయింపులో బీసీలకు జరిగిన అన్యాయం విషయమే తీవ్ర ఆందోళన మొదలైంది. ఇది గమనించి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలను వెంటనే మొదలుపెట్టాలి.